మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగింది
- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్
- జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మహిళా సమాఖ్య సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్

జగిత్యాల రూరల్, జూన్ 23: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికాభివృద్ధి సాధించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పిలుపునిచ్చారు. జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లో ఆదివారం ఆమె పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆయా చోట్ల జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగినట్లు తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమాల్లో జగిత్యాల అర్బన్ జడ్పీటీసీ మహేశ్, ఎంపీపీలు మహేశ్, ములాసపు లక్ష్మి, ప్యాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, పార్టీ రూరల్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, ఎంపీటీసీ ఆరె సౌజన్య, నాయకులు రజిత-శేఖర్, నరేశ్, దామోదర్, ప్రవీణ్, మున్నూరుకాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ దివాకరను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు, ఉద్యోగులు

బదిలీపై వెళ్లిన కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు సత్కారం

జగిత్యాల, జూన్ 23: జగిత్యాలలో పని చేసి బదిలీపై వెళ్లిన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ టీఎస్ దివాకరను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు శాలువాలతో సత్కరించారు. అలాగే, కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుడుమజ్జి సత్యప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సుమంగళి గార్డెన్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ, జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచడంలో టీఎన్జీవోస్ నాయకులు, ఉద్యోగుల కృషి అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు సాహెద్ బాబు, రవీందర్, రాజేందర్, సుగుణాకర్, మధుకర్, మహమూద్, సురేందర్ నాయక్, మమత, పవిత్ర, ఖాజీం, మురళి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంపులను పరిశీలిస్తున్న అధికారులు

ఇసుక డంపుల సీజ్

వెల్గటూర్, జూన్ 23: వెల్గటూర్ మండలం స్తంభంపల్లి, పాషిగామ గ్రామ శివారుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను ఆదివారం మైనింగ్, రెవెన్యూ, జియాలజీ, పోలీస్ శాఖ అధికారులు గుర్తించారు. స్తంభంపల్లిలో 700, పాషిగామలో 169 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశారు. రెండు గ్రామాలకు కలెక్టర్ సత్యప్రసాద్ వెళ్లి ఇసుక అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం వేయించాలని సూచించారు. కార్యక్రమంలో జగిత్యాల మైనింగ్ ఏడీ జైసింగ్, తహసీల్దార్ ఆర్ శేఖర్, ఎస్ఐ ఉమాసాగర్, ఆర్ఐ రాజేశ్వరి, జియాలజీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

మేడిపల్లి, జూన్ 23: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరు, 7, 8, 9, పదో తరగతిలో ఖాళీ సీట్ల భర్తీకి సోమవారం స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్లతో పాఠశాలకు రావాలన్నారు. వివరాలకు సెల్ నంబర్ 94931 10045లో సంప్రదించాలని కోరారు.

జువ్వాడిని కలిసిన సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి, జూన్ 23: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును ఆదివారం సీఐ నిరంజన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా వచ్చిన సీఐకి జువ్వాడి శుభాకాంక్షలు తెలిపారు.

జగిత్యాల: వేదికపై పూర్వవిద్యార్థులు

కొడిమ్యాల: పూడూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

జగిత్యాల, జూన్ 23: జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల 1990-91 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 33 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. రోజంతా సందడిగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అబీద్ రషీద్, సాన వినోద్, నరేశ్, శరత్, రాజశేఖర్, రామ్మోహన్, మల్లేశం, హరీశ్, వసీం, కాశీనాథం, నదీమ్, గాజుల మహేశ్, వేణుగోపాల్, సత్యం, సాజీద్, గంప శ్రీనివాస్, గంగాధర్, గోపాల్, వెంకన్న, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనాథ్, సంతోష్, కళాధర్, సట్ల శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్, నరహరి, మోసిన్, రాజ రఘు నందనా చారి, సతీశ్, కళాధర్, బద్రి నరేశ్, హరీశ్, సతీశ్, రంగారావు, మల్లేశం, కాశీనాథ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, జూన్ 23: మండలంలోని పూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘ భవనానికి శంకుస్థాపన

జగిత్యాల, జూన్ 23: జిల్లా కేంద్రంలోని తిప్పన్నపేట్ గ్రామ శివారులో జిల్లా మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులకు ఆదివారం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత శంకుస్థాపన చేశారు. కాగా, సంఘ భవన నిర్మాణానికి జడ్పీ నుంచి డీఎంఎఫ్‌టీ నిధులు రూ. 50 లక్షలు కేటాయించిన జడ్పీ చైర్‌పర్సన్‌కు మున్నూరు కాపు కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, నాయకులు దావ సురేశ్, రాచకొండ శ్రీరాములు, గోవిందుల రాజన్న, హరి అశోక్‌కుమార్, పుప్పాల అశోక్, సౌల్ల భీమన్న, సంగి శేఖర్, సంగి నర్సయ్య, చుక్క గంగారెడ్డి, పడాల జలపతి, రాజిరెడ్డి, బండారి విజయ్, కొలగాని మధుసూదన్, వజ్రక్క, చీటి లక్ష్మీ నారాయణ, సుధాకర్, లైశెట్టి నారాయణ, దావ శేఖర్, అత్తినేని గంగారెడ్డి, లైశెట్టి వెంకట్, జంగిలి చంద్రమౌళి, పల్లికొండ మహేశ్, తేలు రాజు, నత్తి రాజ్‌కుమార్, కోల శ్రీనివాస్, గాండ్ల స్వామి, ఆరె మల్లేశ్, పోచంపేట్ నరేశ్, చిట్ల అంజన్న, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

బ్రిడ్జి సమీపంలో వర్షానికి బురదమయమైన రోడ్డు

వంతెన నిర్మించారు.. రహదారి మరిచారు

- బురదమయంగా రోడ్డు
- రాకపోకలకు ప్రయాణికుల ఇక్కట్లు

కొడిమ్యాల నుంచి నాచుపల్లి వెళ్లే దారిలో చిలుకవాగుపై ఇటీవల హైలెవల్ బ్రిడ్జి నిర్మించారు. సంబంధిత కాంట్రాక్టర్ బ్రిడ్జి పనులు పూర్తి చేసినప్పటికీ ఇరువైపులా రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. దీంతో చిన్నపాటి వర్షానికే బ్రిడ్జికి ఇరువైపులా మట్టి రోడ్డు బురదమయం కావడంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, బ్రిడ్జి అంచున ఇనుప చువ్వలు (సలాకలు) పైకి తేలి ప్రమాదకరంగా ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ బ్రిడ్జికి ఇరువైపులా తారు రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కాగా, ఈ విషయమై ఆర్ అండ్‌బీ ఏఈ జగదీశ్వర్‌ను వివరణ కోరగా బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు పనులు పూర్తి చేయాలని ఇప్పటికే కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. మరోసారి గుర్తు చేస్తామని తెలిపారు.

-కొడిమ్యాల, జూన్ 23

డిమాండ్లు నెరవేర్చకుంటే నేటి నుంచి నిరసన

జగిత్యాల రూరల్, జూన్ 23: మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23వ తేదీ వరకు నెరవేర్చకుంటే 24 నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ, నగేశ్, జిల్లా అధ్యక్షుడు మహేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 101 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, రెండో విడుతలో నియామకమైన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీస్ కల్పించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఈనెల 7న రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఈనెల 24న నల్లబ్యాడ్జీలు ధరిచి నిరసన, 25, 26న భోజన విరామ సమయంలో నిరసన, సీఎంవో విద్యాశాఖ కార్యదర్శికి ట్విట్టర్‌లో పోస్టులు, 27న ఎంపీడీవో, తహసీల్, ఎంఈవో కార్యాలయాల్లో వినతి పత్రాల అందజేత, 28న కలెక్టర్, డీఈవో కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేత, 29న పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

సారంగాపూర్, జూన్ 23: మండలంలోని పెంబట్ల గ్రామంలో నిర్మిస్తున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణి, తదితరులు సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ కోల జమున, బీర్‌పూర్ జడ్పీటీసీ పాత పద్మ-రమేశ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మరియాల రాజన్న, ప్రధాన కార్యదర్శి పాత రమేశ్, కోశాధికారి గంప శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాశాల మల్లికార్జున్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఒలింపిక్ డే

ర్యాలీ తీస్తున్న క్రీడాకారులు, శిక్షకులు

మెట్‌పల్లి, జూన్ 23: మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం ఒలింపిక్ డేను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్త బస్టాండ్ సమీపంలోని వివేకానంద విగ్రహం వద్ద ప్రారంభమైన టార్చ్ ర్యాలీ (ఒలింపిక్స్ డే రన్) కూరగాయల మార్కెట్, వివిధ ప్రధాన రహదారుల మీదుగా పాతబస్టాండ్‌లోని శాస్త్రి విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ, పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి, ఉపాధ్యక్షుడు గజెల్లి రాందాస్, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్, అశోక్, మరిపెల్లి కార్తీక్, నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి సీఐ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి, జూన్ 23: మెట్‌పల్లి సీఐగా నిరంజన్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎస్ఐ చిరంజీవి, పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. 2008-09 మధ్య కాలంలో ఆయన మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేశారు. ఉద్యోగోన్నతితో ఎస్ఐగా, సీఐగా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. తాజాగా గతంలో తాను ఏఎస్ఐగా పనిచేసిన పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన సర్కిల్‌కు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు.

నిధుల మంజూరుపై హర్షం

మెట్‌పల్లి రూరల్, జూన్ 23: మండలంలోని ఆత్మకూర్ పెద్దచెరువు మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై రైతులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు మరమ్మతుల కోసం రూ. 19 లక్షలు మంజూరు చేయించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును ఆదివారం సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ సభ్యుడు ఆకుల లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నేరెళ్ల శ్రీధర్, నాయకులు కాటిపెల్లి ప్రదీప్, మగ్గిడి భూమారెడ్డి, చిలివేరి దిలీప్, తిపిరెడ్డి జీవన్‌రెడ్డి, చిన్నరాజం, బాలరాజు, నరేశ్, గుర్రాల రాము, రాజేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న సిరిసిల్ల కలెక్టర్

మల్యాల, జూన్ 23: కొండగట్టు ఆంజనేయస్వామిని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్‌కు ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు స్వాగతం పలికారు. కలెక్టర్‌కు ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకుడు శ్రీనివాసశర్మ, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ గుడ్ల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, అర్చకులు లక్ష్మణ్, ప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

కోరుట్ల, జూన్ 23: పట్టణంలోని అయ్యప్ప గుట్ట చింతలవాడ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గంగాధర్, పోశెట్టి, రాములు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బోనాల వేడుకలు

కొడిమ్యాల, జూన్ 23: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు ఆదివారం పోచమ్మ బోనాలు చేశారు. ఇంటికో బోనం చేయగా మహిళలు నెత్తిన ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. బోనాల్లో తెచ్చిన అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

కోరుట్ల, జూన్ 23: పట్టణంలోని మాదిగ, మాల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మారెమ్మ తల్లికి బోనాలు చేశారు. వేడుకల్లో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, సంఘం అధ్యక్షుడు శనిగరపు రాజేశ్, రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్, శ్రీనివాస్, చెట్‌పల్లి లక్ష్మణ్, కృష్ణప్రసాద్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ మండలంలో వర్షం

మల్లాపూర్, జూన్ 23: మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం మోస్తారు వర్షం కురిసింది. గ్రామాల్లోని పలు రహదారులు, కాలనీలు వర్షపు నీటితో నిండిపోయాయి. మండల వ్యాప్తంగా సుమారు 3.72 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో శ్రీనివాస్ తెలిపారు.

పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మేడిపల్లి, జూన్ 23: మేడిపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, తోకల రవీందర్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మార్గం నర్సారెడ్డి, ఉరుమడ్ల నర్సయ్య, చేపూరి నాగరాజు, కొండ్ర గంగాధర్, శ్రీపతి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య దాడి

కోరుట్ల రూరల్, జూన్ 23: కుల సంఘంలో తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని అడుగగా, ఇరువర్గాల మధ్య గొడవ జరిగిన ఘటన కోరుట్ల మండలం జోగిన్‌పల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శంకర్, మల్లేశ్ కుల సంఘంలో మూడేళ్ల క్రితం రూ. 22 వేలు అప్పుగా తీసుకున్నారు. అట్టి డబ్బులు తిరిగి చెల్లించాలని సంఘం సభ్యులు సురేశ్, రాములు, గంగారాం ఆదివారం అడుగగా శంకర్, మల్లేశ్‌తో పాటు పద్మ, సుమలత మధ్య మాటమాట పెరిగింది. ఈ క్రమంలో ఓ వర్గంపై మరో వర్గం దాడి చేసుకున్నారు. పలువురికి గాయాలు కాగా, కోరుట్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నరేశ్, రాములుకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోగా పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు

సారంగాపూర్, జూన్ 23: బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో భీమయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తరగతి చదువుతూ, సెప్టెంబర్ 1, 2015 నుంచి ఆగస్టు 31, 2016 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 98669 91606, 99122 91927లో సంప్రదించాలని కోరారు.

మేడిపల్లి సత్యంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

చొప్పదండి ఎమ్మెల్యేకు పరామర్శ

జగిత్యాల, జూన్ 23: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఇటీవల మృతిచెందగా, హైదరాబాద్‌లో ఆదివారం జగిత్యాల, గద్వాల్ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, కృష్ణమోహన్ రెడ్డి వెళ్లి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట నాయకులు రమేశ్ రావు, నవీన్ రావు తదితరులున్నారు.

ఒర్రెను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సారంగాపూర్, జూన్ 23: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు... దేశంలో బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడా కూడ అమలు చేయడం లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేచపల్లి గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి బావి మరమ్మతులు, గ్రామ శివారులోని ఒర్రెను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ పథకాలు బీజేపీ పాలిత ప్రాంతాల్లో అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడమల లక్ష్మారెడ్డి, మోత్కురి ప్రసాద్ గౌడ్, ఎండీ ఇబ్రహీం, బొడుగం తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, వెంకన్న, రాజన్న, బేర మహేశ్, మల్లేశం, గంగమల్లు, శంకర్, రమేశ్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

రాయికల్, జూన్ 23: రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణంలోని శ్రీ పావని మల్టీస్పెషాలిటీ దవాఖాన వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, పావని రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు దాదాపు 200 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పాదం రాజు, శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నరేందర్, రాజేందర్, రవీందర్, మల్లారెడ్డి, ప్రభాకర్, జలేందర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని పరీక్షిస్తున్న వైద్యుడు

శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

కోరుట్ల/మల్యాల, జూన్ 23: జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌ను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, నరేశ్, మహేశ్, ధనుంజయ్, లక్ష్మీనారాయణ, జగదీశ్వర్, శ్రీనివాస్, సత్యం, తదితరులు పాల్గొన్నారు. మల్యాలలో నాయకులు బింగి వేణు, గాజుల మల్లేశం, కట్కం లత, కంచర్ల నర్సయ్య, నక్క ఆనందం, ముత్యాల మధు, పోతుగంటి శ్యామల, కొక్కుల గంగవ్వ, సునీత, సుజాత, లావణ్య పాల్గొన్నారు.

అర్చకుడికి ఎమ్మెల్సీ సత్కారం

సారంగాపూర్, జూన్ 23: పెంబట్ల-కోనాపూర్ శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రాకారం నిర్మాణానికి అర్చకుడు శానగొండ కైలాసం స్థలం బహూకరించారు. ఆదివారం ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకుడు శానగొండ కైలాసంను శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున, నాయకులు బొడ్డుపెల్లి రాజన్న, గురునాథం మల్లారెడ్డి, ఆకుల రాజిరెడ్డి, కోల శ్రీనివాస్, తోడేటి శేఖర్ గౌడ్, వాసం శ్రీనివాస్, సిగిరి రాజిరెడ్డి, మాలెపు సుధాకర్, రామడుగు రవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

ఇబ్రహీంపట్నం, జూన్ 23: మండలంలోని గోదూర్ గ్రామ ప్రధాన కూడలి వద్ద కళాశక్తి ఆధ్వర్యంలో ఆదివారం ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశక్తి కళాకారులు, గోదూర్ యువశక్తి, మార్షల్ ఆర్ట్స్, కోలాటం, డప్పు బృందం పాల్గొని పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమంలో అర్చకుడు లక్ష్మణమూర్తి, సినీ నటులు గోదూరు మురళి, కోటగిరి వెంకటస్వామి, జగన్‌రావు, లింగారెడ్డి, సుధాకర్, రాజు, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, జోగయ్య, శోభన్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై సర్కారు స్పష్టత ఇవ్వాలి

కథలాపూర్, జూన్ 23: రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైతు ఐక్యవేదిక జిల్లా నాయకులు బద్ధం మహేందర్‌రెడ్డి, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. కథలాపూర్‌లో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. పంట రుణమాఫీపై చర్చించిన ప్రభుత్వం సత్వరమే రైతు భరోసాపై ఓ నిర్ణయం తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకుడు గోపిడి నారాయణ, సంతోష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రవీందర్‌రావు కుటుం